# మెప్మాలో పోస్టులకు గడువు పెంపు

**జిల్లా సచివాలయం(కాకినాడ), న్యూస్ టుడే:** జిల్లాలోని నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీల్లోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పొరుగు సేవల(ఔట్ సోర్సింగ్) ఉద్యోగాలకు ఈనెల 31 వరకూ దరఖాస్తులు చేసుకోవచ్చునని వికాస పీడీ వీఎన్ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొత్తం తొమ్మిది పోస్టులకు ప్రకటన ఆన్‌లైన్‌లో జారీచేశామని, దరఖాస్తులకు బుధవారంతో వాస్తవ గడువు ముగిసిందని తెలిపారు. అయినా ఈనెల 31 వరకూ eastgodavari.nic.in వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.